## 1న జీతాలు ఏమాయె రేవంత్?

- 14 వచ్చినా అంగన్‌వాడీలకు అందని జీతాలు
- సకాలంలో వేతనాలిచ్చి మాట నిలుపుకోండి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఒకటో తేదీనాడే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి గప్పాలు కొట్టుడు మాని సకాలంలో జీతాలివ్వాలని మాజీ మంత్రి హరీశ్‌రావు హితవుపలికారు. ఈ నెల 14వ తేదీ వచ్చినా 39,568 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వేతనాలందక తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. 10 నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొన్నదని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఏడాది కాంగ్రెస్ పాలనలో మీరు సాధించిన ఘనత ఇదా? విశ్రాంత ఉపాధ్యాయులను, ఉద్యోగులను సైతం ఇబ్బందులు పెడుతున్నవు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురిచేస్తున్నవు. ఇకనైనా ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించి మాట నిలబెట్టుకోండి' అని రేవంత్‌రెడ్డికి హరీశ్ హితవుపలికారు.

## భార్యాభర్తల గొడవలోకి ఎస్సై

పెద్దవంగర, డిసెంబర్ 14 : అడిగినంత లంచం ఇవ్వకపోవడంతో ఎస్సై ఓ యువకుడిని చితకబాదాడు. ఈ ఘటన శనివారం రాత్రి మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో చోటుచేసుకున్నది. బాధితుడి కథనం ప్రకారం.. పెద్దవంగర మండలం శంకర్ తండాకు చెందిన బానోత్ అనూషకు కేసముద్రం మండలం చప్పిడి గుట్టతండాకు చెందిన రాజేశ్‌తో తొమ్మిదేండ్ల క్రితం పెండ్లి జరిగింది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. పెద్ద మనుషుల తీర్మానంతో రాజేశ్ ఆస్తిని భార్యకు రాసి ఇచ్చాడు. అయినా అనూష కేసు పెట్టింది. కేసులో రాజేశ్‌ను ఎస్సై క్రాంతికిరణ్ రూ.20 వేలు లంచం డిమాండ్ చేయగా రూ.15వేలు ఇచ్చాడు. మరో 20 వేలు ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేయగా, డబ్బులు లేవని రాజేశ్ చెప్పడంతో కోపంతో ఎస్సై, సిబ్బంది చితకబాదారు. ఎస్సైని వివరణ కోరగా తనకేమీ తెలియదని సమాధానం ఇచ్చాడు.

# రేవంత్ ఫెయిల్యూర్ సీఎం

- 49 మంది పిల్లలను పొట్టనబెట్టుకున్న సర్కార్
- ఎంత మందిని బలితీసుకుంటరు?
- కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు యత్నం
- సస్పెండ్ చేయాల్సింది రేవంత్‌నే..
- కేసీఆర్ హయాంలో సంక్షేమ పాలన
- రేవంత్ సర్కారుది సంక్షోభ పాలన
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- నిమ్స్‌లో విద్యార్థిని లీలావతికి అందుతున్న చికిత్సపై ఆరా
- సిరికొండ, సబిత, సునీతతో కలిసి పరామర్శ



నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు

ఖైరతాబాద్, డిసెంబర్ 14: రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కీలకమైన విద్యా, సాంఘిక, గిరిజన శాఖలను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకున్నారని, ఆయన శాఖల పరిధిలోనే విద్యార్థులు వరుస మరణాలకు ఆయన వైఫల్యమే కారణమని తేల్చిచెప్పారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురై నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతి, ఆమె కుటుంబసభ్యులను శనివారం మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి హరీశ్‌రావు పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితులపై డైరెక్టర్, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 10న తాండూరు గిరిజన హాస్టల్‌లో విషాహారం తినడం వల్ల 10 మంది విద్యార్థులు దవాఖాన పాలైనట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ సందర్భంగా హరీశ్‌రావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాగా చదువుకొని ప్రయోజకులు కావాల్సిన ముక్కుపచ్చలారని పిల్లలను రేవంత్‌రెడ్డి సర్కారు పొట్టన పెట్టుకుందని ధ్వజమెత్తారు. ఏడాది కాలంగా గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 49 మంది విద్యార్థులను కాంగ్రెస్ సర్కార్ పొట్టనబెట్టుకున్నదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే వారంతా చనిపోయారని తెలిపారు. ఇంకా ఎంత మందిని బలి తీసుకుంటారని ప్రశ్నించారు. విద్యార్థుల బాగోగులను తెలుసుకునేందుకు వెళ్లిన మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి పిల్లలను చూడనీవ్వకుండా చేశారని తెలిపారు. విద్యార్థులు దవాఖానల్లో చికిత్సలు పొందితే, సర్కారు తప్పిదాలు బయటకు వస్తాయని భావించి, హాస్టళ్లలోనే ఉంచి చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. హాస్టల్‌లో ఏం వైద్య సదుపాయాలు ఉంటాయని ప్రశ్నించారు. దాని ఫలితంగానే పరిస్థితి విషమించిందని, దీంతో పరిస్థితి చేయి దాటిన తర్వాత నిమ్స్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా? అని ప్రశ్నించారు. నిజంగా ముందే వారిని జాగ్రత్తగా పెద్దాసుపత్రికి తరలిస్తే ఈ సమస్య వచ్చేది కాదని చెప్పారు.

> చలికాలం వచ్చిన నేపథ్యంలో సీఎం, మంత్రులు ఏదో యాత్ర చేపట్టారు. ప్రతిపక్షం నిత్యం తిడుతుంటే, తప్పిదాలు ఎత్తిచూపుతుంటే మెల్లగా టూర్లకు పోతున్నారు. చలికాలం ఆడపిల్లలు చలితో వణికి పోతున్నారు. వేడినీళ్ల సరఫరా లేదు. షూస్ ఇవ్వలేదు, బాత్‌రూమ్, వాష్‌రూముల్లో పరిశుభ్రత లేదు, కిటికీలు, తలుపులు సరిగా లేవు. కనీసం విద్యార్థులను కలిసి వారి బాధలు తెలుసుకోలేని అసమర్థత ఈ ప్రభుత్వానిది. - హరీశ్‌రావు

### రేవంత్‌రెడ్డినే సస్పెండ్ చేయాలి

తీవ్రమైన ఘటనలు జరిగితే సస్పెండ్ చేస్తామని హెచ్చరిస్తున్నారని, కానీ సస్పెండ్ చేయాల్సింది రేవంత్‌రెడ్డినే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వల్ల నాణ్యత లోపించిందని, వార్డెన్లు, గురుకులాల ప్రిన్సిపాళ్లను బెదిరిస్తే ఏం వస్తుందని, ఐదారు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నేటికీ పిల్లలకు షూస్, ప్లేట్లు, గ్లాసులు, చెంచాలు అందలేదని, అన్నం సరిగా పెట్టడం లేదని, మెనూ సరిగా నిర్వహించడం లేదని తెలిపారు. నిత్యం పాము, కుక్క, ఎలుక కాట్లకు గురవుతూ, కరెంటు షాక్ వల్ల, విషాహారంతో విద్యార్థిలందరో దవాఖానల పాలవుతున్నారని చెప్పారు. ఇటీవల నల్లగొండ జిల్లా కేతపల్లి మండల కేంద్రంలో సాయిగణేశ్ అనే విద్యార్థి పాముకాటుకు గురై దవాఖానలో చేరాడని గుర్తుచేశారు. రోజూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని ధ్వజమెత్తారు. విద్యార్థుల పరామర్శకు వెళ్లిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని హరీశ్‌రావు విమర్శించారు.

### పురుగుల కిచిడీ పెట్టారు

పురుగుల కిచిడీ పెడితే ప్రశ్నించినందుకే లీలావతిని కొట్టారని, అది తినడం వల్లే ఆమెకు ఇబ్బంది వచ్చిందని తేలిందని హరీశ్‌రావు విమర్శించారు. తాండూరులో ఉన్న తొమ్మిది మంది విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే పెద్దాసుపత్రిలో చేర్పించాలని సూచించారు. కేసీఆర్ పాలన సంక్షేమమైతే, రేవంత్ పాలన సంక్షోభానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సీఎం చెప్తున్నట్టు గ్రీన్‌చానెల్ మాటలకే పరిమితమైందని, అందులో నిధులు విడుదల కావడం లేదని తెలిపారు. సిద్దిపేటలోని ఓ హాస్టల్‌కు తాము వెళ్తే ఆరు నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిసిందని, సీఎం మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువగా ఉన్నారని ధ్వజమెత్తారు. ఢిల్లీ పెద్దల మీద ఉన్న ప్రేమ.. విద్యార్థులపైన లేదని విమర్శించారు.

### సకాలంలో చేరిస్తే ఈ దుస్థితి వచ్చేదికాదు

సకాలంలో దవాఖానలో చేర్పించి ఉంటే లీలావతికి ఈ దుస్థితి వచ్చేది కాదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సోమవారం నుంచి ఇప్పటివరకు లీలావతి సెలైన్‌తోనే ఉన్నదని తెలిపారు. ఫుడ్‌పాయిజన్‌తో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తాము హాస్టల్‌కు వెళ్తే అరెస్టు చేయడం దారుణమని పేర్కొన్నారు. అటు తల్లిదండ్రులను కూడా పిల్లలను చూడనివ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు హాస్టల్‌లోనే ఉంచి చికిత్స అందించారని విమర్శించారు. దవాఖానలో ఉన్న విద్యార్థులకు సరైన వైద్య చికిత్సలు అందించి, నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలని కోరారు.

### పదే పదే ప్రభుత్వ నిర్లక్ష్యం

వాంకిడిలో ఇలాంటి సంఘటన జరిగితే తొలుత పిల్లలను వాంకిడితోపాటు, ఆసిఫాబాద్, మంచిర్యాలకు దవాఖానలకు తిప్పారని, చేతులు దాటాక నిమ్స్‌కు తీసుకొస్తే ముక్కుపచ్చలారని విద్యార్థిని శైలజ చికిత్స పొందుతూ మృతి చెందిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వం మళ్లీ అదే నిర్లక్ష్యం చేస్తున్నదని, ఐదు రోజులుగా తాండూరు విద్యార్థిని లీలావతిని హాస్టల్‌లో ఉంచి చికిత్స అందించారని, సీరియస్ అయ్యాకే నిమ్స్‌కు తీసుకొచ్చారని విమర్శించారు. ఆడుతూ పాడుతూ చక్కగా చదువుకోవాల్సిన పిల్లలను సీఎం రేవంత్‌రెడ్డి దవాఖానల పాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.



## గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో అయ్యప్ప స్వాములు

### అభినందించిన మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా కడ్తాల్‌లోని అయ్యప్ప మాలధారులు మొక్కలు నాటారు. శనివారం మైసిగండి శివాలయం, రామాలయం ఆవరణలో మొక్కలను నాటారు. స్పందించిన మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో స్వాముల భాగస్వామ్యం అభినందనీయమని ప్రశంసించారు. ఆరోగ్యకరమైన భవిష్యత్ కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆనంద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

## ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే..

- ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా..?
- కేటీఆర్‌ను అరెస్టు చేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుంది :ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 14: సీఎం రేవంత్ ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే దని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడారు. లగచర్ల రైతులు ప్రభుత్వానికి తమ భూములు ఇవ్వమంటూ వేడుకున్నప్పటికీ వినకుండా దౌర్జన్యంగా లాక్కుంటున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేసేవారందరినీ అరెస్టు చేస్తున్నారని, ఇందులో భాగంగానే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని అరెస్టు చేస్తారని అక్కడక్కడ వినిపిస్తున్నాయని చెప్పారు. కేటీఆర్‌ని ముట్టుకోవాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజూరాబాద్‌లో దళితబంధు రెండోవిడత నిధులు రాలేదంటూ నిరసన తెలిపేందుకు వచ్చిన మహిళలపై కేసులు పెట్టించి, వారితో అసభ్యంగా ప్రవర్తించడం హేయనీయమన్నారు. ఈ విషయమై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే తనపై 30 కేసులు పెట్టారని గుర్తుచేశారు. హీరో అల్లు అర్జున్ ఒక వేదికపై ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించక పోవడంతోనే అరెస్టు చేయించారని ఆరోపించారు.

## గురుకులాలతో ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్ర పునర్నిర్మాణంలో విద్యార్థుల భాగస్వామ్యం
- కామన్ డైట్‌ప్లాన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తేతెలంగాణ): ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాలను వెలికితీసి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములను చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరులోని టీజీ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో సీఎం ప్రారంభించగా, మంత్రులు వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిలుకూరులో సీఎం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు తమ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇందుకోసమే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ చార్జీలతోపాటు, కాస్మెటిక్ చార్జీలను పెంచామని పేర్కొన్నారు. వారంలో రెండు సార్లు రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు అందించే భోజనాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో టాటా గ్రూప్స్ సహకారంతో రాష్ట్రంలోని 75 ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు.



తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిపై ఫైర్ అవుతున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

## ఉన్నరో, పోయిన్రోనని చూసేందుకొచ్చిండ్రా?

- తాండూరు ఎమ్మెల్యేపై విద్యార్థుల తల్లిదండ్రుల ఫైర్
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ గతి పట్టిందని ఆవేదన

తాండూరు, డిసెంబర్ 14: 'మా పిల్లలు ఉన్నరో, పోయిన్రోనని చూసేందుకు వచ్చిండ్రా' అంటూ వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిపై తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. తాండూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇటీవల ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో తాండూరులోని ప్రభుత్వ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న తొమ్మిది మందిని శనివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నతోపాటు కాంగ్రెస్ నేతలు పరామర్శించేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై మాకు నమ్మకం లేదని, ఈ దవాఖానలో త్వరగా కోలుకోకపోతే ప్రైవేటు దవాఖానకు తీసుకుపోయి చూపించుకుంటామని చెప్పారు. 'మా పిల్లలు ఇలా కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం' అని గట్టిగా చెప్పారు. హాస్టల్‌లో ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలిస్తే పిల్లలకు ఈ గతి పట్టేది కాకుండేదని చెప్పారు. దీంతో అవాక్కైన ఎమ్మెల్యే అక్కడ ఎక్కువ సేపు ఉండలేకపోయారు. 'పిల్లలకు అంతా మంచిగానే ఉన్నదని, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, వసతి గృహంలో పాత సిబ్బందిని తొలగించి, కొత్తవారిని పెట్టాం' అని తల్లిదండ్రులకు చెప్తూనే ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అక్కడి నుంచి హడావుడిగా వెళ్లిపోయారు.

## మెరుగైన వసతులు కల్పించాలి

- విద్యార్థులు పట్టుదలతో చదవాలి
- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరాహార దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14: రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మెరుగైన వసతులను కల్పించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మహబూబాబాద్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్, కాస్మోటిక్స్ మెనూచార్ట్‌ను ప్రారంభించారు. వంటశాల, తాగునీరు, బాలికల వసతి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ గిరిజన బాలుర రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించి, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అనంతరం మహబూబాబాద్ తహసీల్ సెంటర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహార దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి, అధికారంలోకి రాగానే వారిని గాలికొదిలేసిందని విమర్శించారు.



### రేవంత్‌రెడ్డి పాటకు విద్యార్థినులతో డ్యాన్సులు

#### లక్ష్మీపూర్ బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాల టీచర్ల అత్యుత్సాహం

జగిత్యాల, డిసెంబర్ 14 : జగిత్యాల మండలం లక్ష్మీపూర్ బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో రేవంత్‌రెడ్డి పాటకు విద్యార్థినులతో టీచర్లు డ్యాన్సులు వేయించి అత్యుత్సాహం ప్రదర్శించారు. శనివారం 'న్యూ కామన్ డైట్' ప్రారంభోత్సవం నిర్వహించగా, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సింగమోలే కదిలినాడు మన రేవంత్ అన్న' పాటకు బాలికలతో నృత్యాలు చేయించారు. దీనిపై తల్లిదండ్రులు, లక్ష్మీపూర్ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

#### హడావుడిలో చూసుకోలేదు..


న్యూ కామన్ డైట్ ప్రోగ్రాం విషయాలు సహచర ఉద్యోగులతో మాట్లాడుతూ బిజీగా ఉన్నా. విద్యార్థినులు వారే పాటను డౌన్‌లోడ్ చేసుకుని డ్యాన్స్ చేశారు. ప్రోగ్రాం హడావుడి వల్ల గమనించలేదు. చూస్తే ఈ డ్యాన్సులు, పాటలు వద్దనే దాన్ని.

- చైతన్యలత, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

### మంత్రులకు బిస్లరీ.. విద్యార్థులకు నో వాటర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్‌లో పూలే పాఠశాలలో శనివారం కామన్‌డైట్ కార్యక్రమాన్ని మంత్రులు ప్రారంభించారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబుతోపాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేకు బిస్లరీ వాటర్ బాటిల్‌ను అందించగా, విద్యార్థినులకు ఇవ్వలేదు. ఇదేనా ప్రభుత్వ కామన్‌డైట్? అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. – జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గాంధీనగర్‌లోని ఎంజేపీ వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

## ఎంజేపీ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

గణపురం, డిసెంబర్ 14 : తమ పిల్లలతో మాట్లాడనివ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గాంధీనగర్‌లోని ఎంజేపీ ఎదుట తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. రెండో శనివారం కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చూసేందుకు పూలే వసతిగృహానికి ఉదయం 9 గంటలకే చేరుకున్నారు. ఇదే సమయంలో డైట్‌ను ప్రారంభించేందుకు మంత్రులు అక్కడికి రావాల్సి ఉంది. మధ్యాహ్నం 1.30 గంటల వరకు వేచి యున్న తల్లిదండ్రులు తమ పిల్లలతో మాట్లాడించాలని ఉపాధ్యాయులతో మొరపెట్టుకున్నారు. అయినా, ఉపాధ్యాయులు వినకపోవడం, ప్రిన్సిపాల్ చేరుకొని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తల్లిదండ్రులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శైలజ వచ్చి వారిని సముదాయించి, విద్యార్థులతో మాట్లాడించారు.


కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి: 32 Yrs, 5'9", M.Tech (IIT), MS, USA, SWE, 180K, I140, గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★ రెడ్డి:29 Yrs, 5'6", MBBS, MD, Doctor, గల వధువుకు తగిన Doctor వరుడు కావలెను. 7207930999 |
| ★రెడ్డి:29 Yrs, 5'10" MS, Australia, SWE, 100K, గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★రెడ్డి:27 Yrs, 5'3", B.Tech, సాఫ్ట్ వేర్, 7 LPA, 15Cr, ప్రాపర్టీ వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★కమ్మ: 28 Yrs, 5'10", BE సాఫ్ట్ వేర్, 29 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★కమ్మ:29 Yrs, 5'4", MBBS, MS (DBG), Doctor, గల వధువుకు తగిన డాక్టర్ వరుడు కావలెను. 9010051444 |
| ★క్షత్రియ : 29 Yrs, 5'10", B.Tech., సాఫ్ట్ వేర్, 20 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★కాపు: 26 Yrs, 5'5", B.Tech, సాఫ్ట్ వేర్, 32 LPA, వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★కాపు: 29 Yrs, 5'10", B.Tech సాఫ్ట్ వేర్, 28 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444 | ★మున్నూరుకాపు:27 Yrs, 5'3", CA, Accounts Assistant, 6LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మున్నూరు కాపు: 29 Yrs, 5'8", M.Tech., (IIT) సాఫ్ట్ వేర్, 20 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★గౌడ్స్: 26 Yrs, 5'5", B.Tech, సాఫ్ట్ వేర్, 20 LPA, వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★గౌడ్స్ : 29 Yrs, 5'10", B.Tech., సాఫ్ట్ వేర్, 14 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★గంగపుత్ర:31 Yrs, 5'3", M.Tech సాఫ్ట్ వేర్, 50,000/- PM, తగిన వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ముదిరాజ్:30 Yrs, 5'8", B.Tech, సాఫ్ట్ వేర్, 10 LPA, గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★క్షత్రియ: 29 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్ వేర్, 18 LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★ CASTE NO BAR: 29 Yrs, 5'10", MS, USA, SWE, 100K, H1B, గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888 | ★CASTE NO BAR: 42 Yrs, 5'3" BAMS, MD, Govt. Job, 60,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ 2వ పెళ్ళి – రెడ్డి : 36 Yrs, 5'5', B.Tech.,(IIT), Central Govt. Job, 15 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★2వ పెళ్ళి – మున్నూరు కాపు: 54 Yrs, 5'3", BA, Govt. Job, 15 LPA గల వధువుకు Well Settled వరుడు కావలెను. 7207930999 |

వేదికలు

★ఫ్రీ*: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు*/వరుల వివాహ సంబంధములకై మీ ఫోటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వధువు కావలెను

★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 9848077857